# పొరపాటు

## తురగా (మోచర్ల) జయశ్యామల

"బాబూ! నీ కాల్మొక్కుతా! అయిదు గురు బిడ్డల తల్లి. ఆల్లందరిని తల్లి లేనోళ్ళను చెయ్యకండి, బాబూ!" అంటూ రోగివెంట వచ్చినతను రంగనాథ్ కాళ్ళట్టుకొని బతిమాలాడు.

"చేస్తానయ్యా! చేస్తాను. మేమున్నది అందుకేకదా! మా ప్రయత్నం మేము చేస్తాం. ఆ తర్వాత భగవంతుడి దయ. ముందు యూరిన్ అవడానికి సూదులేస్తాను. గర్భకోశంలో పుండు పడింది. తర్వాత దానికి ఆపరేషన్ చెయ్యాల్సి వస్తుంది!" అంటూ చెప్పాడు రంగనాథ్.

"బాబ్బాబు! నీకు పున్నెముంటది. ఏటి సేసయినా సరే! ఆయమ్మ పానాలు నిలబెట్టు!"

"అలాగే! అలాగే!" అంటూ తలూపాడు రంగనాథ్.

కేసునయితే టేకప్ చేసుకున్నాడుగాని, రోగినిచూస్తే బ్రతుకుతుందన్న నమ్మకం లేదు రంగనాథ్‌కి. పల్లెటూర్లో అన్ని నాటు వైద్యాలు చేసి, యింక లాభంలేక యిక్కడకు తీసుకు వచ్చారు. రోగం ముదిరిపోయి చావు బ్రతుకులమధ్య కొట్టుకులాడుతూందామె. ఆమెకు అదృష్టముంటూ వుంటే తప్ప, ఈ చివరి క్షణంలో ఎంత వైద్యం చేసినా వృధానే. ఆ సంగతి రంగనాథ్‌కి తెలుస్తూనే వుంది. అయినా పైకి అనలేదు.

కారణం, ఆ రోజు ఉదయంనుంచి రంగనాథ్‌కి క్రొత్త కేసేమీ రాలేదు. చేతిలో ఐదు రూపాయలు కంటే ఎక్కువ లేవు. సాయంత్రమవుతూంది. తప్పనిసరిగా క్లబ్బుకి వెళ్ళి తీరాలి. లేకపోతే ముఖం చాటేసాడంటూరు మిత్రులందరూ. పైగా క్రిందటిరోజు సాయంత్రం ఎనభై రూపాయల వరకు పోయింది తనది. ఈ రోజున బాగా ఆడి తనదే పై చెయ్యి అనిపించుకోవాలి. 'ఆటీనురాణి' కళ్ళముందు కదులుతుంటే, ఆ కేసు తనవల్ల కాదని చెప్ప లేకపోయాడు.

ఇంతలో కాంపౌండరు వచ్చాడక్కడికి. రంగనాథ్ అతనికేదో ఇంగ్లీషులో చెప్పాడు.

కాంపౌండరు వాళ్ళతో 'మందులకి యాభయిరూపాయలవుతాయి! ఇవ్వండి" అన్నాడు.

వాళ్ళిద్దరూ ముఖా ముఖాలు చూసుకున్నారు. రంగనాథ్ వాళ్ళేమంటారోనని ఓరగా చూస్తున్నాడు తలొంచుకునే.

"యాడ తెత్తుము సామె, యాభయి రూపాయలు! బడుగులం!"

"అలా అంటే ఎలా కుదురుతుంది. ఇదేం

ఏకీలు కాకీలు వూడ తెంచి! చేతికిచ్చి పంపామో లెక్కలేదు.......”

“పాపన్నపాళెంలో జూనియర్ కాలేజీ పెట్టారా కొత్తగా?” ఖద్దరువాలా అడ్డు తగిలాడు.

యోగా యిన్స్టిట్యూట్ స్టూడెంటు “స్వామీ! తమరే యుగంలో బ్రతుకుతున్నారు? పాపన్నపాళెంలో జూనియర్ కాలేజీ పెట్టి మూడు సంవత్సరాలయింది. గత సంవత్సరం నుంచీ డిగ్రీ కాలేజీ స్టార్టు చేశారు. దానికి అనుబంధంగా వొక యోగ యిన్స్టిట్యూట్ గూడా వుంది.” అంటూ పళ్ళికిలించాడు.

ఖద్దరువాలా ముఖం ముడుచుకొని “నేనీ ప్రాంతానికి చాలా రోజుల తరువాత వస్తున్నాను. నాలుగేళ్ళనుంచీ హైదరాబాదులోనే వున్నాను” అన్నాడు.

“కొంపదీసి మీరు పాపన్న పాళెం ఎమ్మెల్యేగారికి స్నేహితుడు గాదుగదా!” బొమ్మలచొక్కా స్టూడెంటు అడిగాడు.

“అబ్బే! ఆయన నాకు స్నేహితుడు గాదుగానీ చాలా దగ్గరిబంధువు. స్వయానా మా ఆవిడకు పినతల్లి కొడుకు....”

“చూడగానే ఆయనకూ, మీకూ ఏదో దగ్గరి సంబంధముందని అనుకున్నాడులెండి! ఆయనగారు కూడా యిప్పుడు హైదరాబాదులోనే వుంటున్నాడు. ఇటువైపుకు వచ్చి చాలా రోజులయింది. బహుశా ఆయనగారే మీకు సోకివుంటుంది....” ఫుల్ షర్టు తొడుక్కున్న హిప్పీక్రాపు యువకుడు చేతిగుడ్డచాటున నవ్వు నాపుకుంటూ అన్నాడు.

“అంటే.... అంటే....” ఖద్దరువాలా మళ్ళీ ముఖం ముడుచుకున్నాడు. ‘మీతో మాట్లాడమే నా బుద్ధి పొరబాటు’ అన్నట్టుగా మరో పొగచుట్టను వెలిగించుకున్నాడు.

ఇంతలో వొక బొమ్మల చొక్కా విద్యార్థి సెలిపతి ద్వారా తనకేదో సందేశమందినట్టుగా “చైనెవరో లాగారు” అంటూ డోర్ దగ్గరికి పరిగెత్తాడు.

కిటికీ దగ్గర కూర్చున్న కుర్రాడు బయటికి తొంగిచూసి “అవునవును....స్పీడ్ తగ్గిపోయింది” అంటూ తానూ అతణ్ణి అనుసరించాడు.

ఒకరివెంట ఒకరుగా వాళ్ళ బృందమంతా డోర్ దగ్గరికి వెళ్ళిపోయింది. ఆ బెంచీపైన మిగిలిన వాణ్ణి నేనొక్కణ్ణే! అదే అదనుగా భావించి కిటికీ ప్రక్కకు జారు కున్నాను.

రెండు మూడు నిముషాలసేపు పరిగెత్తడానికే ప్రయత్నించి, విఫలమై, శావగారిపోయి, చివరకు నిస్సహాయురాలై నిలిచిపోయింది రైలు.

కిటికీలోంచీ బయటికి తొంగి చూశాను.

రైలిలా హఠాత్తుగా ఆగిపోవడానికి కారణం తెలుసుకోవడం కోసం ఉత్సాహవంతులయిన ప్రయాణీకులు కొందరు అప్పటికే బయటికి దూకేశారు. కిటికీల ప్రక్కన కూర్చున్నవాళ్ళు మెడల్ని బయటికి వంచి ఆ చివరినుంచీ ఈ చివరి వరకూ చూపులతోనే రైలును తనిఖీ చేసేస్తున్నారు. చుట్టు ప్రక్కల పొలాలలో పనిచేసు కుంటున్న రైతులంతా చచ్చిన పాము చుట్టూ గుమికూడే చీమలమల్లే ఆగిపోయిన రైలును చుట్టుముట్టేశారు.

“ఏం జరిగిందండీ?” డిటెక్టివ్ నవలా ప్రియుడు తుపాకీ పేల్చినట్టుగా ప్రశ్నించాడు.

“నాకు మాత్రం ఎలా తెలుస్తుందండీ?” అంటూ జవాబుకు బదులుగా నేనూ వొక ప్రశ్నను సరఫరా చేశాను.

“ఛీ....ఛీ.... ఈ మనుష్యుల్లో రాను రానూ డిసిప్లిన్ చాలా తక్కువయిపోతోంది. వీళ్ళకంటే పశువు లెంతో నయం ..” ఆవేశంతో పిడికిలి బిగిస్తూ అన్నాడు అతను.

“మీకిది క్రొత్తగా కనిపిస్తూందేమో, ఇది రోజూ జరుగుతున్న తతంగమే!” అన్నాను.

మోటుమనిషికయినా మనసనేది వుంటుంది కదా! ఎలాగయినా చెల్లెలి ప్రాణాలు కాపాడాలి. అయిదుగురు బిడ్డలకి తల్లిని లేకుండా చెయ్యకూడదు. అతని జేబులో ఇరవై రూపాయలున్నాయి. యింకా ముప్పయి కావాలి. ఎలా సంపాదించడం! అతను ఆలోచిస్తూనేవున్నాడు.

"ఓరన్నా!" ఆమె నీరసంగా పిలిచింది.

"ఏంటమ్మే!"

"ఈ బంగారు అట్టుకెల్లి అమ్మి డబ్బు తీస్కరా, అన్నా!" మెళ్ళోవున్న కంటె చూపించింది.

"వద్దు!" అన్నాడేగాని, అంతకుమించి దారి కన్పించలేదు. నిజమే, ప్రాణంముందు బంగారమెంత?

డబ్బు తెస్తానని కాంపౌడరుతో చెప్పి, ఆ బంగారుకంటె తీసుకొని సరాసరి మార్వాడి షాపుకెళ్ళి దాన్ని అమ్మి తెచ్చాడు. డాక్టరడిగిన యాభయి అతని ముందు టేబులుమీద పెట్టాడు.

రంగనాథ్ వెంటనే సిస్టర్‌కి చెప్పాడు ఆమె కివ్వవలసిన ఇంజక్షన్ల గురించి. నిజానికి రంగనాథ్ అప్పుడు మందులు తెప్పించవలసిన పనిలేదు. ఎవరో మెడికల్ రిప్రజంటేటివ్ డిస్పెన్సరీలో శాంపిల్ కోసం యిచ్చిన మందులున్నాయి. వాటి మీద 'నాట్....టు... బి....సోల్డ్' అన్నమాటలు ఎర్రక్షరాలలో కొట్టొచ్చినట్లుగా కన్పిస్తాయి. ముందరే వాళ్ళకి మందులిచ్చేస్తే, డబ్బు తర్వాత ఇస్తాం, అప్పుడిస్తాం, యివ్వడిస్తాం అంటారు. అందుకనే రంగనాథ్ డబ్బు ముందరే వసూలు చేస్తుంటాడు.

సిస్టర్ ఆమెకు ఇంజక్షనిచ్చింది.

రంగనాథ్ చేతివాచీ చూసుకున్నాడు. ఐదవుతూంది. యింక పేషెంట్లు వచ్చే సూచనకూడా కన్పించడంలేదు. లేచి టేబులుపై వున్న డబ్బు జేబులో పెట్టుకొని, సిస్టర్‌తో ఆ రోగిని చూస్తూండమని చెప్పి, బయట పతనుడడా.

○ ○ ○

సరిగ్గా ఎనిమిదిన్నరగంటల ప్రాంతంలో ఫోన్‌కాల్ వచ్చింది రంగనాథ్‌కి.

ఆట మంచి రసపట్టులో వుంది. రంగనాథ్‌దే పై చెయ్యిగావుంది. క్రిందటిరోజు లాయర్ శాంతారామ్ దగ్గర పోగొట్టుకున్న దానికి రెండింతలు లాగాలని గట్టి ప్రయత్నంలో వున్నాడు రంగనాథ్.

ఆ సమయంలో తనకు ఫోన్ రావడం చిరాకు కలిగించింది. అయినా రిసీవరు అందుకొని "హలో....!" అన్నాడు.

"..................!"

"యస్! డాక్టరు రంగనాథ్ స్పీకింగ్!"

"..................!"

"ఓహ్... సిస్టర్ అపరంజిగారా....ఏం కావాలి?"

"............"

"ఓ కే....!" రిసీవరు పెట్టేశాడు.

"పేషెంటుకి సీరియస్‌గా వుందిట. అర్జంటుగా రమ్మని డిస్పెన్సరీ నుంచి కాల్ వచ్చింది!" అన్నాడు డాక్టర్ రంగనాథ్;

విషయం విన్న శాంతారాంకి మండిపోయింది. "నో... నో....డాక్టర్! మీరెళ్ళడానికి వీల్లేదు. ఆట అటో, యిటో తేలిపోవాలి!" అతను చాలా లాస్‌లో వున్నాడు.

"అవతల పేషెంటుకి చాలా సీరియస్‌గా వుంది....!" అతనిమాట పూర్తికాలేదు.

"నాన్సెన్స్! వెధవ పేషెంట్ల గోల ఎప్పుడూ వుండేదే డాక్టర్! కూర్చోండి, కూర్చోండి!" ఓడిపోతే నెత్తిన గుడ్డవేసుకుని పోతుంటే సంతోషిస్తారుగాని, గెలుచుకు పోతుంటే మాత్రం అంత తేలికగా వదలరు.

శాంతారాం మాటలకు రంగనాథ్‌కి కోపం వచ్చినమాట వాస్తవం. అదే తనకు ఎవరయినా క్లయింట్స్ వచ్చారంటే ఆడుతూ కూర్చుంటాడా?

"మీరలా అనడం బాగాలేదు. వావృత్తి




ధర్మం నేను చెయ్యాలి!" అన్నాడు రంగనాథ్ శాంతంగా నవ్వుతూనే.

"అవుననుకోండి. అంత సీరియస్‌గా వున్న పేషెంటుని మీరు మటుకు ఎలా బ్రతికించగలరు. ఆయుష్షు లేనివాడెలాగూ చనిపోతాడు. లేకుంటే మీరు వెళ్ళేవరకు బ్రతికేవుంటాడు. ఎంత డాక్టర్లయినా ఆయుర్దాయం యివ్వడం మీ చేతుల్లో లేదు కదా! 'కూర్చోండి!' గబగబ అంటూనే పకపక నవ్వేశాడు శాంతారామ్.

మానవత్వ మున్న మనుష్యులుగా బ్రతుకుదామన్నా, నాగరికం ప్రబలిపోయిన ఈ సంఘం బ్రతుకనీయదు. శాంతారామ్ మాటలు రంగనాథ్ పౌరుషాన్ని దెబ్బతీసాయి. అయినా తనకోపాన్ని తనలోనే దాచుకొని పైకి మట్టుకు ప్రసన్నంగా కనిపిస్తూ, అసహనంగా కూర్చున్నాడు తిరిగి ఆటలో. ఈనాటి మనుష్యుల బలహీనతలని, అనాగరికాన్ని సభ్యత, నాగరికత అనే ముసుగుల క్రింద బ్రతికిపోతున్నారు జనం.

సిస్టర్ మరోసారి ఫోన్ చేసింది డిస్పెన్సరీ నుంచి.

నిమిషంలో వస్తున్నానంటూనే పదకొండు గంటలవరకు క్లబ్బులోనే వుండిపోయాడు రంగనాథ్.

శాంతారామ్ తను పోగొట్టుకున్న డబ్బుని, రంగనాథ్ దగ్గర తిరిగి గెలుచుకునే వరకు రంగనాథ్‌ని కదలనీయలేదు.

ఆట మధ్యలో వదిలి పెట్టడం రంగనాథ్‌కి ఇష్టంలేక పోయినా, అక్కడకూర్చున్నంతసేపు అస్థిమితంగానే కూర్చున్నాడు, ఆడాడు.

అందుకే శాంతారామ్ తేలికగా ఆటలో రంగనాథ్‌ని ఓడించగలిగాడు.

పదకొండున్నర గంటల ప్రాంతంలో రంగనాథ్ డిస్పెన్సరీకి బయలదేరాడు.

వెళితే ఏముంది అక్కడ?

ఆ రోగి శవాన్ని డిస్పెన్సరీ ముందు పెట్టుకొని నలుగురయిదుగురు విలపిస్తున్నారు.

ఆ దృశ్యంమటుకు కనిపించింది రంగనాథ్‌కి.

అయితే, "చివరిగా నేనొక మాట చెప్పాలి. 'క్లబ్బు కెళ్ళాల'నే తొందరలో మందు పేరు చెప్పిన డాక్టరు, డాక్టరుగారు తొందరగా డిస్పెన్సరి వదిలి వెళ్ళిపోతే చాలు, కాంపౌండరు కామేశ్వరరావుతో సరదా లాడవచ్చని అనుకుంటున్న సిస్టర్ అపరంజి. అందాలబొమ్మ అంపరంజిని చూస్తూనే తనశ్రయత్వంలో పడిపోయిన కాంపౌండరు కామేశ్వర్రావు— ఎవరూ కూడా ఆ రోగికి యిచ్చిన ఇంజక్షను ముందు డేట్ ఎక్స్‌పైర్ అయిపోయిందని చూడలేదనుకుందామా? లేక పొరబాటు అనుకుందామా?" పొరబాటే అయితే ఎవరిది? ఈ ప్రశ్నకు సమాధానం ఎవరు చెబుతారు?